ప్రజాశక్తి

శుక్రవారం 11 అక్టోబర్ 2024 8 పేజీలు

ఎన్టిఆర్ కృష్ణా

జ్యోత్స్న భర్త సుంకర రాజేంద్రప్రసాద్‌ను ఓదారుస్తున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎం.ఎ.బేబి, బి.రాఘవులు, చిత్రంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు తదితరులు

జ్యోత్స్నకు కన్నీటి వీడ్కోలు

- మంగళగిరి ఎన్ఆర్ఐ ఆస్పత్రికి భౌతికకాయం అప్పగింత
- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, ఎం.ఎ.బేబి నివాళి

వార్త మెయిన్‌లో

అంతిమయాత్రలో జ్యోత్స్న భౌతికకాయాన్ని మోస్తున్న కుటుంబ సభ్యులు, బంధువులు

వైసిపి ధర్నాలో అవినాష్, వెలంపల్లి, విష్ణు, భాగ్యలక్ష్మి తదితరులు

వరద బాధితులకు సాయం అందే వరకూ పోరాటం

- వైసిపి నిరాహార దీక్షల్లో ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్

ప్రజాశక్తి - విజయవాడ

బుడమేరు, కృష్ణానది వరద బాధితులందరికీ తక్షణమే నష్టపరిహారం అందించాలని కోరుతూ వైసిపి ఎన్టీఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆ పార్టీ నేతలు నిరాహార దీక్ష (మిగతా 2లో)

శక్తీ విజయోత్సవాల ఏర్పాట్ల పరిశీలన

పున్నమి ఘాట్లో భారీ బందోబస్తు

ప్రజాశక్తి - విజయవాడ

రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే శక్తీ విజయోత్సవ కార్యక్రమం బందోబస్తు ఏర్పాట్లను ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజ శేఖర బాబు గురువారం పరిశీలించారు. ఈనెల 11, 12, 13 తేదీల్లో విజయవాడ పున్నమి ఘాట్ సమీపంలోని బబ్బురి గ్రౌండ్స్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటకాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో శక్తీ విజయోత్సవం కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సతీమణులు, పర్యాటక శాఖ, హోంశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రులు, న్యాయమూర్తుల సతీమణులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు జడ్పీ చైర్మన్ల సతీమణులు, ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ ఎస్ అధికారుల సతీమణులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొంటారు. ఈనేపథ్యంలో పున్నమిఘాట్ పరిసర ప్రాంతాలలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లపై సిపి... ఇతర అధికారులతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎస్‌సి మల్లిఖా ఖర్గ, డిసిపిలు గౌతమి షాలి, ఎడిసిలు, ఎసిపిలు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

విజయవాడ పున్నమి ఘాట్లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు

సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండండి

విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ

నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం ఉదయం దసరా నవరాత్రుల ఉత్సవాల ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో ఉన్న సిబ్బందితో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రానున్న మూడు రోజుల్లో అమ్మవారి దర్శనానికి వచ్చే వారి సంఖ్య పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు పారిశుధ్య నిర్వహణ చేసుకుంటూ క్యూలైన్లో తాగునీటి ఏర్పాట్లలో ఎటువంటి లోపం లేకుండా చూడాలన్నారు. తాత్కాలిక మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ, పరిశుభ్రమైన వాతావరణ కల్పించాలన్నారు. క్యూలైన్లో వదిలేసిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు చెత్తబుట్టలో వేసుకుంటూ పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

14న ఇపిఎఫ్ కార్యాలయంలో పెన్షన్ అదాలత్

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక కృష్ణనగర్‌లోని భవిష్యనిధి కార్యాలయంలో ఈనెల 14వ తేదీ ఉదయం 11 గంటలకు జరిగే పెన్షన్ అదాలత్‌లో గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాల పెన్షనర్లు తమ ఫిర్యాదులు నేరుగా అందచేయవచ్చని కార్యాలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యాలయానికి నేరుగా రాలేకపోతే ఆన్‌లైన్లో ఈమెయిల్ లేదా వాట్సాప్ ద్వారా కూడా ఫిర్యాదులు పంపించవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఫిర్యాదులను ro.guntur@epfindia.gov.in ఈమెయిల్‌కుగానీ, 9494657469 నంబరుకు వాట్సాప్ ద్వారాగానీ ఫిర్యాదులు పంపవచ్చని తెలిపారు.

పాఠశాలల స్వీపర్లు, ఆయాలను తొలగిస్తే సహించేది లేదు

ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఓబులేసు

ప్రజాశక్తి - విజయవాడ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఆయాలుగా, స్వీపర్లుగా పనిచేస్తున్న నిరుపేద మహిళలను అన్యాయంగా తొలగించడం ప్రభుత్వానికి తగదని ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈరోజు విజయవాడ గొల్లపూడి లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో పాఠశాలలో పనిచేయు స్వీపర్లు ,ఆయాల సమావేశం రాష్ట్ర అధ్యక్షురాలు జయ కుమారి అధ్యక్షులు జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య ఆహ్వానితులుగా ఓబులేసు గారు మరియు ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్.వెంకటసుబ్బయ్య హాజరై ప్రసంగించారు. ఈ సమావేశంలో మొదటగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శివ బాలకష్ణ కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టి కార్యక్రమాల సమీక్ష రిపోర్టులో తెలియజేశారు. ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీరు,నోరు మాట్లాడుతుంటే నొసులు ఎక్కిరిచినట్లు ఉండదని తెలిపారు. ఒకపక్క ముఖ్యమంత్రి నారా.చంద్రబాబునాయుడు గారు మరియు విద్యాశాఖ మాత్యులు లోకేష్ నాయుడు గారు ఏ చిరు ఉద్యోగిని మా తెలుగుదేశం ప్రభుత్వం తొలగించదు అని తెగ గొప్పలు చెబుతారని ,క్రింది స్థాయిలో తెలుగుదేశం నాయకులు గ్రామ స్థాయి లీడర్లు ఈ స్వీపర్ల పైన ఆయాల పైన తీవ్రమైన ఒత్తిడి తెచ్చి తొలగిస్తున్నారని ఎంఈఓలు చెప్పినా డీఈవోలు చెప్పిన చివరకు రాష్ట్ర డైరెక్టర్ చెప్పిన కిందిస్థాయి నాయకులు ఎవరి మాట లెక్కచేయడం లేదని మా ప్రభుత్వం మా వారే ఉండాలి,మీరు వెళ్లిపోండి అని బెదిరిస్తున్నారని ఇప్పటికే రాష్ట్రంలో 160 మందిని ఈ చిన్న ఉద్యోగులను తొలగించాలని కేవలం వీరికి 6000 మాత్రమే జీతం ఇస్తున్నప్పటికీ దానికి కూడా తెలుగుదేశం పార్టీ నాయకులు కక్కుర్తి పడుతూ తమవారిని పనిలో పెట్టుకోవాలని తహతహలాడుతున్నారని దుయ్య బట్టరు. అనంతరం వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఆయాలకు పేరెంట్స్ కమిటీలు,స్కూలుచైర్మన్‌లకు సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించి జీవో జారీ చేయాలని అలాగే లెట్రిన్ లు కడుగుతున్నందున వీరికి సపాయి కర్మ చారి చట్టం ప్రకారం 21000 వేతనాలు చెల్లించాలని, అలాగే వీరికి ఇన్సూరెన్స్ పిఎఫ్ ,ఈఎస్ఐ ,యూనిఫామ్ బూట్లు ,బ్లౌజులు లాంటి సేఫ్టీ మెజర్స్ ఇవ్వాలని లేబర్ ఇన్స్పెక్టర్ ప్రతి స్కూలులో విజిట్ చేసి ఈ కార్మికులకు ఇలాంటి సౌకర్యాలు ఉన్నాయో లేవో పరిశీలించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు త్యాగరాజు ,పుల్లారావు ,బుచ్చిబాబు,గోపాల్ రెడ్డి, లాజరస్ మరియు శ్రీరాములు పాల్గొన్నారు. ఈ సమావేశంలో నవంబర్ 10 వ తారీఖున రాష్ట్ర మహాసభ ఏలూరులో నిర్వహించాలని సమావేశం తీర్మానం చేసింది. భవిష్యత్తులో ఈ కార్మికుల సమస్యలపై బలమైన పోరాటాలు సాగించాలని తీర్మానించడం జరిగింది. అదేవిధంగా సభ్యత్వము రిజిస్ట్రేషన్ తదితర అంశాలపై చర్చించారు.

మీడియాతో మాట్లాడుతున్న ఎపి హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.వి.స్వామి

CHANGE OF SUR NAME

I, Shaik Mukbul S/o. Shaik Mahabub Jani (old name) D.No.18-446, Edgah Road, Darussalam Madina Masjid, Siddiq Nagar,Kanuru, vijayawada (Rural)-520007. My Name has been changed to **Shaik Maqbool S/o. Shaik Mahabub Jani (New name)** .Hereafter my name is known as **Shaik Maqbool S/o. Shaik Mahabub Jani (New name).**

IN THE COURT OF THE 7th ADDITIONAL DISTRICT JUDGE AT VIJAYAWADA
O.S. No. 276/2017

Between:
1. Koganti Satyanarayana
2. Koganti Vijayalakshmi
3. Koganti Amrutha Prasad
4. Koganti Koteswara Rao (Died) ... Plaintiffs

AND

1. Kogantis Jagannadha Rao
2. Chigurupati Lakshmi Bayamma
3. Yarlagadda Ranganayakamma
4. Vadlamudi Kasturi
5. Shaik Saleem
6. Shaik Asha
7. Atluri Durga Nageswara Rao
8. Koganti Kasturi,
9. Koganti Gopi Krishna
10. Nadella Krishna Priya ... Defendants

Address:
D8: Koganti Kasturi, W/o. (late) Koganti Koteswara Rao, residing at Guntupalli, Ibrahimpatnam Mandal.
D9: Koganti Gopi Krishna, (late) Koganti Koteswara Rao, residing at Guntupalli, Ibrahimpatnam Mandal
D10: Nadella Krishna Priya, (late) Koganti Koteswara Rao, Residing at Guntupalli, Ibrahimpatnam Mandal

Defendant Nos. 8 to 10:
పై నెంబర్ దావాలోని 8 నుండి 10 Defendants దావా సమన్లు శ్రీ కోర్టు వారు పబ్లికేషన్ ద్వారా ఆర్డర్ వేసి యున్నారు. కావున సదరు 8 నుండి 10 Defendants అయిన D8: కోగంటి కస్తూరి, D9: కోగంటి గోపి కృష్ణ, D10: నాదెళ్ల కృష్ణ ప్రియ. ది.14-10-2024 వ తేదీన ఉదయం గం 10:30 నిమిషాలకు శ్రీ కోర్టు వారి ముందు ప్రత్యక్షంగా గానీ లేదా వకీల్ ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియపరచడమైనది.

వాయిదా: 14-10-2024

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///

T. BHAIRRAJU, Advocate
Flat No.GF-1, MAK Grandeur,
Brahmaiahpantulu Street,
Satyanarayanapuram, Vijayawada-520011. Ph.No.9848263285.

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE MEDAK AT SANGAREDDY
M.V.OP. NO. 66 OF 2023

Between :
Shivannagari Veeranna. ... Claimants
AND
K. Srinivas Rao & others. ... Respondents

NOTICE

To.
1. K. Srinvasa Rao S/o. K. Sambasiva Rao, Aged Major, Occ: Driver of Ashok Leyland, Goods, Lorry bearing No. AP-07-TU-1757, R/o. Poranki (Po), Penamaluru Mandal, Vijayawada Rural, Krishna District – 521137
2. Chirumamilla Sridhar S/o. Suryanarayana, Aged Major, Occ: Owner of Ashok Leyland, Goods Lorry bearing No. AP-07-TU-1757, R/o. New Colony, Nandigama Village and Mandal, Krishna District - 5021185

Where as the above claimant filed the above case claiming compensation against you and others for the injured in motor vehicle accident. The above MVOP filed for substitute service through paper publication in the above case and the same is posted on 28-10-2024 for your appearance. You hereby directed by the order of court to appear before the Hon'ble III Additional District Judge, at Sangareddy on 28-10-2024 at 10:30 A.M either person or through advocate instructed by you, failing which the matter will be decided as per law.

//BY ORDER OF THE COURT//

G. NAGSHETTY
Advocate,
Office: Shop No.1-70
Pothireddypally X Road
Sangareddy Town & District
Cell : 9440702856

వరద బాధితులకు సాయం అందేవరకూ పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టారు. ప్రభుత్వం వెంటనే బాధితులందరికీ న్యాయం చేయాలని వైసిపి శ్రేణులు పెద్దఎత్తున నినాదాలు చేశాయి. ఈ దీక్షల్లో వైసిపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ మాట్లాడుతూ వరద బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించకపోతే బాధితుల తరపున పోరాడుతామని చెప్పారు. టిడిపి ప్రభుత్వం వైఫల్యం కారణంగానే బుడమేరు వరదలో లక్షలాది మంది ప్రజలు ముంపునకు గురయ్యారని తెలిపారు. మైలవరం, జగ్గయ్యపేట నియోజకవర్గాల ప్రజలతోపాటు విజయవాడ సమీపంలోని జక్కంపూడి కాలనీ, విజయవాడ సింగ్‌నగర్, పాయకాపురం, కండ్రిక, న్యూరాజరాజేశ్వరిపేట, వాంబేకాలనీ తదితర ప్రాంతాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. వేలాది మందికి ఇంకా పరిహారం అందలేదన్నారు. ప్రతి రోజూ కలెక్టరేట్ వద్ద వరద బాధితులు పడిగాపులు పడుతున్నారని వివరించారు. సిఎం సహాయ నిధికి ప్రజల నుండి వచ్చిన రూ.534 కోట్ల విరాళాలను కూటమి ప్రభుత్వం ఏమి చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. తమ పార్టీ ఆధ్వర్యాన రూ.1.50 కోట్లు బాధితల సహాయక చర్యలకు ఖర్చు పెట్టామని తెలిపారు. 50 వేల కుటుంబాలకు సరుకులు పంపిణీ చేశామన్నారు. మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రచార ఆర్భాటాల కోసమే సిఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. వరదలను సాకుగా చూపి వందల కోట్లు వసూలు చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యం కారణంగా వచ్చిన వరదలతో విజయవాడ నగర ప్రతిష్ట దెబ్బతినిపోయిందన్నారు. కుమ్మరిపాలెం, ఊర్మిళానగర్, హౌసింగ్ బోర్డు తదితర ప్రాంతాల్లో కూడా నష్ట పరిహారం అందలేదన్నారు. కలెక్టరేట్లో బాధితులు దరఖాస్తు చేసుకోవాలనడం కూటమి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. వరద బాధితుల్లో చివరి వ్యక్తికి కూడా పరిహారం అందేవరకు పోరాటం చేస్తామన్నారు. మాజీ ఎంఎల్ఎ మల్లాది విష్ణు మాట్లాడుతూ నష్ట పరిహారం కోసం బాధితులు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వమైతే కలెక్టరేట్ వద్ద బాధితులు ఎందుకు ఆందోళన చేస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం మరోసారి ఎన్యూమరేషన్ చేయాలని డిమాండ్ చేశారు. నిరాహార దీక్షల్లో మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శైలజ, విఎంసిలో వైసిపి ఫ్లోర్‌లీడర్ వెంకట సత్యనారాయణ, ఎంఎల్‌సి ఎమ్‌డి.రుహుల్లా, మాజీ ఎంఎల్ఎ మొండితోక జగన్మోహన్రావు, వైసిపి నాయకులు పి.గౌతమ్ రెడ్డి, తన్నీరు నాగేశ్వరరావు, ఆసీఫ్, తిరుపతి యాదవ్, కడియాల బుచ్చిబాబు, పోతిన వెంటక మహేష్, వివిధ కార్పొరేషన్ల మాజీ డైరెక్టర్లు, పలువురు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

Before The District Consumer Disputes Reddressel forum : Nellore

C.C.No. 85 / 2024

Adapala Sujatha - Complainant

Vs

Purna Packaging Solutions,
Rep.by its Managing Director, Black No.B-03, Plot No.19, Kanur, Vijayawada.
- Opposite Party

To,
Purna Packaging Solutions,
C/o Managing Director, Black No.B-03, Plot No.19, New Auto Nagar kanur, Vijayawada-524001. అను వారికి...

ఫిర్యాది పై నెంబర్న మా సంస్థ నుండి తనకు జరిగిన నష్టం పరిహారం కోరి ఫిర్యాదు చేసియున్నందున నీకు నోటీసు నిమిత్తం వాయిదా **తేది : 04-11-2024** న వేసియున్నది. ఆదినం **పగలు 10.30 గంటలకు** నీవు పై ఫోరం కోర్టుకు హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల నిన్ను ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

ఎ.చెన్నయ్య
ఫిర్యాది తరపు వకీలు, కోవూరు.

మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. 133/2020

Between:
చుండ్రు లక్ష్మికుమారి -వాది
AND
త్సలికి సీతాదేవి @ సీతయ్యమ్మ, వగైరా
-ప్రతివాదులు

To:
D-2: త్సలికి వెంకట సింధు చౌదరి, D/o. late త్సలికి శ్రీ వెంకట చిట్టి దొరబాబు, వయస్సు 34 సంవత్సరాలు, ప్లాట్ నెంబర్: 302, కానూరు, కాపిటల్ ఎంపైర్, విజయవాడ.

పై నెంబరు దావాలో మీరు 2వ ప్రతివాది అయి ఉన్నారు. ఈ దావాలో శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం మీరు ఇదివరలో కొవ్వూరు పట్టణములో నివాసము ఉన్న అడ్రస్‌కు మరియు పై అడ్రస్‌కు మీకు ఎన్నిసార్లు దావా సమనులు పంపినా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సదరు దావాలో దావా సమనులు శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమయినది. సదరు దావాలో వాది కోరిన పరిహారముపై మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్నా స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ది. 17-10-2024వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయి తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున ఈ దావాను శ్రీ కోర్టు వారు తీర్మానించుదురని తెలియజేయడమయినది.

దేవులపల్లి వి.ఎన్.ఎస్.సూర్యప్రకాశరావు
శ్రీమతి బి.(డి).ఉమాదేవి
న్యాయవాదులు
డో.నెం. 2-8-12/7, రామారావుపేట
పెద్దాపురం, సెల్: 9392815822

రైల్వే ట్రాక్ పనులు వ్యతిరేకిస్తూ రైతుల నిరసన

ముస్తాబాదలో ఆందోళన చేస్తున్న రైతులు

ప్రజాశక్తి-గన్నవరం : రైతులకు ఇచ్చిన న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకుండా రైల్వే ట్రాక్ నిర్మాణ పనులు చేయడాన్ని వ్యతిరేకిస్తూ గురువారం ముస్తా బాద్‌లో రైతులు ఆందోళన నిర్వహించారు. రైల్వే ట్రాక్ ఏర్పాటు కోసం రైతుల నుంచి భూములు తీసుకున్నారని, పూర్తిస్థాయిలో పరిహారం ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ట్రాక్ ఏర్పాటుతో పొలాలకు వెళ్లే అప్రోచ్ రోడ్డు లేకుండా చేశారని మండిపడ్డారు. మురుగు సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. ఈ సమస్యలు పరిష్కరించే వరకు ట్రాక్ పనులు చేయొద్దని అడ్డుపడ్డారు. రైల్వే అధికారులు, రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల సమస్యలపై మాట్లాడాలని డిమాండ్ చేశారు.

సమస్యలు పట్టించుకోవడం లేదు, సాంబశివరావు, రైతు

భూ సేకరణ సమయంలో రైతుల డిమాండ్లు పరిష్కరిస్తామని చెప్పారు. మురుగు కాలువ ఏర్పాటు చేస్తామని, పొలాల్లోకి వెళ్లి ఎందుకు అప్రోచ్ రోడ్డు నిర్మిస్తామని చెప్పారు.కానీ ఆ పనులు చేయడం లేదు. వర్షాలు వస్తే పొలాలు మునిగిపోతున్నాయి. మా బాధ వర్ణాతీతం.

సర్వీస్ రోడ్డు ఉండాల్సిందే, రత్నాకర్‌రావు, రైతు

రైతులు పొలాల్లోకి వెళ్లడానికి సర్వీస్ రోడ్డు ఉండాల్సిందే. ముఖ్యంగా పొలాల్లో నీరు పోయేందుకు కాలువ ఏర్పాటు చేయాలి. రైతుల సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వాలి. పరిహారం చెల్లింపు విషయంలోనూ దగా చేశారు. అధికారులు దిగొచ్చి చర్చించాలి.

రైల్వే ట్రాక్ ఆపాల్సిందే. హుస్సేన్, రైతు

రైతుల సమస్యలు పరిష్కరించకుండా ట్రాక్ పనులు చేయడం సరికాదు. ఈ ట్రాక్ నిర్మాణానికి తాము వ్యతిరేకం కాదు. అయితే రైతుల కు అవసరమైన ముఖ్య సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి. నిర్మాణం పూర్తయిన తర్వాత రైతుల గోడు పట్టించుకోరు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

పంచాయతీ వారోత్సవాలను విజయవంతం చేయాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-అవనిగడ్డ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఈనెల 14వ తేదీ నుండి నిర్వహించనున్న పల్లె పండుగ పంచాయతీ వారోత్స వాలు విజయవంతం చేయాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కోరారు. గురువారం అవనిగడ్డ లోని తన కార్యాలయంలో కూటమి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 14 నుంచి 21వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన మహెూత్సవం పండుగ వాతావరణంలో జరగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్ రామ్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలని తీర్మానం

ప్రజాశక్తి-మొవ్వ : సిపిఎం మొవ్వ, పెదపూడి గ్రామాల సంయుక్త శాఖ మహాసభ మొవ్వ గ్రామంలో చేబ్రోలు బసవ పూర్ణ అధ్యక్షతన గురువారం మొవ్వలో జరిగింది. మొవ్వ, పెదపూడి గ్రామాల సిపిఎం శాఖ కార్యదర్శిగా కాకి రాజశేఖర్‌ను ఎన్నుకున్నారు. ఈ మహాసభలో వివిధ ప్రజా సమస్యలపై తీర్మానాలను ఆమోదించారు. మొవ్వ,పెదపూడి గ్రామాల్లో జగనన్న కాలనీలో రోడ్లు అభివృద్ధి చేయాలని, మొవ్వ జగనన్న కాలనీలో వీధిలైట్లు మరమ్మతులు చేయాలని, జగనన్న కాలనీలో ఇచ్చిన స్థలాల్లో మెరక వేయించాలని, మొవ్వ, నరసన్న పాలెం, పెదపూడి దళితపేటలో ఎస్టీ పేటలో డ్రైనేజీ ఏర్పాటు చేయాలని, పారిశుధ్య పనులు మెరుగుపరచాలని, పేదలకు చౌకు డిపోల ద్వారా ప్రభుత్వం ఇస్తానన్న తొమ్మిది రకాల నిత్యవసర సరుకులు అందించాలని మహాసభ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం : వర్ల

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : కూటమి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంతో పాటు అభివృద్ధికి బాటలు వేసిందని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా అన్నారు. గురువారం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కుసుమకుమారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఇటీవల సంభవించిన వరదల్లో సర్వం కోల్పోయిన అనేక మందిని ప్రభుత్వం ఆదుకుందని, వరద బాధితులకు పరిహారాన్ని రోజుల వ్యవధిలో అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా వరద బాధితులను లంక గ్రామాల నుంచి తరలించిన అగ్నికుల క్షత్రియ పడవ యజమానులు 18 మందికి ఒక్కొక్కరికి రూ. 25వేల చొప్పున ప్రభుత్వం తరఫున నగదు అందించారు. ఒక్కొక్క పడవ

మాట్లాడుతున్న వర్ల కుమార్ రాజా

యజమానికి రెండు సేఫ్టీ ట్యూబ్స్‌ను అందించారు. వీరంకి వెంకట గురుమూర్తి, మూడే శివశంకర్, వీరపనేని శివరాం ప్రసాద్, చింతపల్లి వెంకటేశ్వరరావు, పాములు శ్రీనివాసరావు, గొరిపర్తి గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు

చిన్నారులను అభినందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి చల్లపల్లి : కళలను ప్రోత్సహించటంలో ఆర్యవైశ్య సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అమ్మవారి మూలా నక్షత్రం సందర్భంగా చల్లపల్లిలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయాన్ని బుద్ధప్రసాద్ కుటుంబ సమేతంగా దర్శించుకుని పూజలు జరిపారు. అమ్మవారికి పట్టు వస్త్రములు, పసుపు కుంకుమలు సమర్పించారు. ఈ సందర్భంగా మెహెర్ నత్య నికేతన్ బాలికలు ప్రదర్శించిన కూచిపూడి నత్య ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆలయ కమిటీ అధ్యక్షులు కొల్లిపర మధు, కార్యదర్శి అన్నవరపు పాండురంగారావు, ప్రతినిధులు వరదా హరి గోపాల్, తమ్మన సతీష్, చుండూరు మెహెర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

అలాగే మండల పరిధిలోని కొత్త మాజేరులో ఘనంగా జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా శ్రీ భవానీ అమ్మవారి ఉత్సవ మూర్తిని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ తనయుడు మండలి వెంకట్రామ్ గురువారం దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన నిర్వహించారు.

విశాఖలో టిసిఎస్ కార్యాలయం ఏర్పాటుకు కృషి అభినందనీయం

ప్రజాశక్తి-కంకిపాడు : దాదాపు పదివేల మంది ఐటి పట్టభద్రులకు ఉపాధి కల్పించే దిశగా విశాఖపట్నంలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ సంస్థ కార్యాలయం ఏర్పాటు వెనుక యువ నాయకులు నారా లోకేష్ కృషి అమోఘం అని కంకిపాడు మండల తెదేపా సీనియర్ నాయకులు యల మంచిలి కిషోర్ బాబు అన్నారు. తాజాగా విశాఖలో టిసిఎస్ కంపె నీ ఏర్పాటు చేస్తున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పెట్టు బడులు పెట్టడానికి, కంపెనీలు స్థాపించడానికి పారిశ్రామి కవేత్తలు ముందుకు రావడం అభినందనీయమన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి గంగాధరరావు

బైక్ దొంగలు అరెస్టు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : రూ. 4 లక్షల విలువ గల 12 ద్విచక్ర వాహనాలను దొంగిలించిన దొంగల ముఠాను తోట్లవల్లూరు పోలీసులు పట్టుకుని అరెస్టు చేసినట్లు కృష్ణాజిల్లా ఎస్పీ గంగాధరరావు గురువారం తెలిపారు. తోట్లవల్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పమిడిముక్కల సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.చిట్టి బాబు, తోట్లవల్లూరు ఎస్సై అర్జున్ రాజు ఆధ్వర్యంలో పోలీసులు టీంగా ఏర్పడి కష్ణాజిల్లా పరిసర ప్రాంతాల్లో, రాజమండ్రి జిల్లా పరిసర ప్రాంతాల్లో ఊరు చివర గల పొలాల్లోకి వెళ్లిన రైతుల ద్విచక్ర వాహనాలను దొంగతనానికి పాల్పడిన నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు వారి వద్ద నుండి 12 బైకులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ వాహనాలను కోర్టు ద్వారా యజమానులకు అప్పగించి నలుగురు ముద్దాయిలను అరెస్టు చేసి కోర్టుకు తరలించనున్నట్లు తెలిపారు. ముద్దాయిలను పట్టుకోవడం లో చాకచక్యం వహించిన తోట్లవల్లూరు పోలీసు సిబ్బందిని,సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.చిట్టి బాబును జిల్లా ఎస్పీ గంగాధర్ అభినందించి వారికి రివార్డులను అందించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఎస్‌పి సూచించారు.

రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-కంకిపాడు : తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని తులసి నగర్‌లో అక్రమంగా నిల్వ చేసిన 15 బస్తాల రేషన్ బియ్యం ను స్వాధీనం చేసుకున్నామని పెనమలూరు ఎస్ఐ రమేష్ తెలిపారు. సనత్ నగర్ రేషన్ డిపోకు చెందిన ప్రతి ఇంటికీ రేషన్ సరఫరా చేసే వ్యాన్ డ్రైవర్ షేక్ మునాఫ్ చుట్టుపక్కల వారి వద్ద రేషన్ బియ్యోం తక్కువ ధరకు కొని వాటిని ఎక్కువ ధరకు అమ్ముకుంటుండడగా పట్టుకున్నట్లు తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రతన్ టాటా మృతికి యార్లగడ్డ సంతాపం

ప్రజాశక్తి-గన్నవరం : నీతి, నిజాయితీ, నైతిక విలువలతో రతన్ టాటా ఒక పెద్ద వ్యాపార సామ్రాజ్యాన్ని సృష్టించారని గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. వ్యాపార దిగ్గజం, దాతృత్వ శిఖరం, విలువలే ఆస్తిగా బతికిన మానవతా మూర్తి రతన్ టాటా మృతికి సంతాపం తెలిపారు. అత్యంత సామాన్య జీవితాన్ని గడిపిన గోప్ప ఆదర్శవాది అని పేదలకోసం ఆస్తుల్లో వాటాలు పంచి.. వారి గుండెల్లో గూడు కట్టుకొన్న త్యాగదనుడు అని కొనియాడారు.

పైడమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-పెడన : దేవి శరన్నవరాత్రులు పురస్కరించుకుని పట్టణ గ్రామ దేవత అయిన పైడమ్మ అమ్మవారిని మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి ప్రసాద్ దంపతులు, మునిసిపల్ సీనియర్ కౌన్సిలర్ పిచ్చుక సతీష్ బాబులు గురువారం దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు ఆయురారోగ్యా ఐశ్వర్యాల, సుఖశాంతులతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరినట్లుగా చైర్మన్ దంపతులు చెప్పారు. ఆలయ ఈవో తిక్కశెట్టి వీర వెంకట మోహన్‌రావు ఆలయ మర్యాదలు చేశారు.

అమ్మవారిని దర్శించుకుంటున్న మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు

చిట్టినగర్‌లో దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక చిట్టినగర్‌లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న దసరా మహోత్సవాలలో భాగంగా

గురువారం శ్రీ దుర్గా దేవి అలంకారంతో చిట్టినగర్ మహాలక్ష్మీ అమ్మవారు యాత్రికులకు దర్శనమిచ్చారు. దుర్గాష్టమి సందర్భంగా టిడిపి నాయకులు ఎం.ఎస్ బేగ్, సుకాసి సరిత తదితరులు, పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు బెవర సూర్యనారాయణ మాట్లాడుతూ దేవస్థానంలో దసరా సందర్భంగా ప్రతిరోజు సాయంత్రం వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఆయా కార్యక్రమాలకు విశేష స్పందన లభిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బెవర శ్రీనివాసరావు, పోట్నూరి దుర్గాప్రసాద్, శీరం వెంకట్రావు, మజ్జి ఈశ్వరరావు, తొత్తడి భరత్ కుమార్, పోతిన సాంబశివరావు, భోగవల్లి శ్రీధర్ పాల్గొన్నారు.

మలబార్‌లో దీపావళి ఆఫర్లు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సంస్థ దీపావళి సందర్భంగా ప్రత్యేక ఆఫర్లను అందిస్తుందని మలబార్ షోరూమ్ హెడ్ ఎం.అర్జున్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని మలబార్ షోరూమ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ నెల 10వ తేదీ నుండి నవంబరు 3వ తేదీ వరకు ప్రత్యేక ఆఫర్లు ఉంటాయని తెలిపారు. రానున్న దీపావళి సందర్భంగా ఈ ఆఫర్లు అందిస్తున్నామని కస్టమర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి రూ.50 వేలు కనుగోలుపై ఉచిత బంగారు నాణేలను పొందే అవకాశం ఉందన్నారు. ప్రతి 50 వేల విలువైన ఆభరణాల కొనుగోలుపై 200 మిల్లీ గ్రాముల నాణెం, ప్రీషియస్, అన్‌కట్ అండ్ పోల్కీ జ్యూయలరీ కొనుగోలుపై 300 మిల్లీ గ్రాముల బంగారు నాణెం , వజ్రాభరణాల కొనుగోలుపై 400 మిల్లీ గ్రాముల బంగారు నాణెం ఉచితంగా పొందవచ్చని తెలిపారు. ఈ ఆఫర్లతో పాటు కనీసం పది శాతాన్ని ముందస్తుగా చెల్లించడం ద్వారా కస్టమర్లు తమకు నచ్చిన ధనత్రయోదశి ఆభరణాలను బుక్ చేసుకోవచ్చని తెలిపారు.

రైతు బజార్‌లో పామాయిల్ విక్రయం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: బహిరంగ మార్కెట్‌లో నూనెల ధరలు పెరిగిన నేపథ్యంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని రైతు బజార్‌లో పామాయిల్ అమ్మే స్పెషల్ కౌంటర్ ను జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీరాం తాతయ్య ప్రారంభించారు. కిలో పామాయిల్ రూ.115కే విక్రయిస్తున్నట్లు ఆయన తెలిపారు.

కెవిపిఎస్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: తూర్పు దళితవాడలో కెవిపిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. మండల కన్వీనర్ కాకాని వెంకయ్య కెవిపిఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జి.నటరాజు మాట్లాడుతూ కెవిపిఎస్ ఏర్పడి అక్టోబర్ 2 నాటికి 26 సంవత్సరాలు పూర్తయ్యిందని, ఉమ్మడి రాష్ట్రంలో దళిత, గిరిజన, మహిళలు, పేద వ్యవసాయ కూలీలపై జరుగుతున్న అన్యాయాలు, దళిత కులాలపై కుల వివక్ష, అంటరానితనం, దాడులు, దౌర్జన్యాలు, మహిళలపై అత్యాచారాలపై ప్రత్యక్ష పోరాటాలు చేపట్టిందని చెప్పారు. దళిత, గిరిజన గ్రామాల అభివృద్ధికి జనాభా ప్రాతిపదికన ప్రభుత్వ బడ్జెట్లో కేటాయించిన నిధులు దారి మళ్లకుండా 2013లో ఏర్పడిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని సమర్ధవంతంగా అమలుపరిచేందుకు పోరాటాలను నడిపిందన్నారు. ఈ కార్యక్రమంలో నక్క ఆశీర్వాదం, ఉబ్బ దేవ దేవదత్తం, బొడ్డు శ్రీను, కోట థామస్, గజ్జి వీరబాబు, మళ్లపాటి వినయ్, కోటా స్టాలిన్, ముళ్లపాటి మైసయ్య, చందారం గోపాలరావు, వేల్పుల సుదర్శన్‌రావు, ఎండ్రాతి రమణారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నటరాజు

జ్యోత్స్నకు అశ్రునివాళి

జ్యోత్స్నకు నివాళులర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్, రైతు, కౌలు రైతు సంఘాల నేతలు వై.కేశవరావు, వి.కృష్ణయ్య (పైన), పి.మధు, బి.ఆర్.తులసీరావు, ప్రముఖులు, కుటుంబ సభ్యులు (మధ్యఫొటోలు)

అంతిమయాత్రలో కుటుంబ సభ్యులు, ప్రముఖులు, ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాలకు భౌతికకాయాన్ని అప్పగిస్తున్న కుటుంబ సభ్యులు

విజయవాడ కోర్టుల వద్ద న్యాయవాదుల నివాళి

ఎన్ఆర్ఐ కళాశాల వద్ద

రామ్‌ప్రదీప్‌కు సెంటా ధృవీకరణ పత్రం

ప్రజాశక్తి-తిరువూరు: ద ఫ్యూచర్ అఫ్ టీచింగ్ అనే ఇతి వత్తంతో బోధనలో వస్తున్న మార్పులు - తీసుకోవాల్సిన చర్యలు అనే అం శంపై ప్రముఖ విద్యా కేంద్రం సెంటర్ ఫర్ టీచర్స్ అక్రిడి టేషన్ (సెంటా)సెప్టెంబర్14వ తేదీన నిర్వహించిన ఆన్లైన్ గ్లోబల్ టీచర్స్ సమ్మిట్‌లో గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు, జెవివి ప్రతినిధి ఎం.రాంప్రదీప్ పాల్గొన్నారు. ప్రపంచ వ్యా ప్తంగా 176 దేశాల నుండి ఉపాధ్యాయులు, అధ్యాప కులు ఈ

ఆన్లైన్ సమ్మిట్ కు హాజరయ్యారు. ఆధునిక విద్యలో టెక్నాలజీ ఏ మేరకు అవసరం అనే విషయంపై కొన్ని ప్రతిపాదలను రాం ప్రదీప్ మెయిల్ ద్వారా సెంటాకు పంపారు. ఉపాధ్యాయులకు సంబంధించి ప్రపంచంలో అతి పెద్ద ఆన్లైన్ సమావేశంలో పాల్గొన్న రాం ప్రదీప్ కు సెంటా జారీచేసిన ధవీకరణ పత్రాన్ని గురు వారం ఎంపిడిఓ ఎస్.నాగేశ్వరావు స్థానిక మండల పరి షత్ కార్యాలయంలో అందజేసి అభినందనలు తెలిపారు.

వృద్ధురాలికి ట్రై సైకిల్ అందజేత

ప్రజాశక్తి-వత్సవాయి

లింగాల గ్రామానికి చెందిన పాలపాటి సక్కుబాయి అనే వద్ధురాలికి పొట్టి శ్రీరాములు సేవా ట్రస్ట్ సహకారంతో రూ.6500 విలువైన ట్రై సైకిల్‌ను ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం తొలిఅధ్యక్షులు బొగ్గవరపు వెంకట రాజారావు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల జనసేన అధ్యక్షులు రేగండ్ల వెంకటరామయ్య, ఉపాధ్యక్షులు జొన్నల రామకోటేశ్వరరావు ,షేక్ మీరా తదితరులు పాల్గొన్నారు.

సాంప్రదాయ రుచులకు 'చెర్రీస్'

CHERRY'S®
The Sweet Way

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

పండుగలు వస్తున్నాయంటే కుటుంబ సభ్యులందరూ ఒకచోట చేరి ఆనందంగా గడపాలని కోరుకుంటారు. అయితే అన్ని రకాల స్వీట్లు ఇళ్లల్లో తయారు చేసుకోవడం సాధ్యపడదు. ఇందుకోసం సాంప్రదాయ తీపి రుచులతో పాటు దేవునికి నైవేద్యం పెట్టేందుకు కూడా 'చెర్రీస్' ప్రసాదాలు అందిస్తుందని మేనేజింగ్ పార్టనర్ తుమ్మల రజనీకాంత్ తెలిపారు. నాణ్యతా ప్రమాణాల్లో రాజీ పడకుండా పూర్తి స్వచ్ఛమైన నేతితో ప్రతిరోజు తాజాగా స్వీట్లు అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రత్యేకంగా ఆరుగురు స్పెషలిస్టులైన చెఫ్‌లతో టర్కీ స్వీట్ బక్లవను 25 రకాల రుచులతో అందిస్తున్నామన్నారు.

రజనీకాంత్

ఇప్పటి వరకు మెట్రోపాలిటన్ సిటీలలో మాత్రమే లభించే ఈ స్వీటును కోస్తాంధ్రలోని పలు స్వీట్స్ షాపులకు కూడా అమ్మకాలు చేస్తున్నట్లు చెప్పారు. రాబోవు దీపావళి పండుగను దృష్టిలో పెట్టుకుని అన్ని రకాల స్వీట్స్, హాట్ ఐటమ్స్ అనేక రుచులలో అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అవసరమైన

వారికి దేశ విదేశాలకు కూడా ప్రత్యేకమైన ప్యాకేజీలతో పంపించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

నిలిచిపోయిన లారీలు

ఇసుక లేక ఉపాధి శూన్యం

- ఆకలి దప్పుల్లో కార్మికులు

ప్రజాశక్తి-గన్నవరం : ఇసుక లభ్యం కాకపోవడంతో ఉపాధి లేక లారీ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పస్తులతో రోజులు గడుపుతున్నారు. లారీలను ఇళ్ల వద్ద పెట్టుకుని యజమానులు కిస్తీలు కట్టలేక అగచాట్లు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం ఇసుకకు నూతన విధానం ప్రకటించి తక్కువ ధరకు ఇస్తామని చెప్పినప్పటికీ సక్రమంగా అమలు జరగడం లేదు. ఎక్కువ ధరలకు అమ్ముతున్నారు. రీచ్ ల్లో సరిగా ఇసుక లభ్యం కాకపోవటంతో అనేక ఇసుక రీచ్లు, డంపింగ్ యార్డ్ వద్ద వాహనాలు బారులు తీరుతున్నాయి. ఒక్క లారీ ఇసుక రూ.38 వేల నుండి 40,000 వరకు అమ్ముతున్నారు. ట్రాక్టర్ ఇసుక ఏడు వేల రూపాయలు అమ్ముతున్నారు. ఈ రేట్లతో భవన యజమానులు ఇసుకనుకునేందుకు ముందుకు రావడం లేదు. పనులన్నీ ఆగిపోయాయి. ఈ ప్రభావం లారీల పై పడింది. ఇసుక లారీలన్ని ఇళ్ల వద్దే ఉండిపోయాయి. వాటిపై ఆధారపడి జీవిస్తున్న డ్రైవర్లు, క్లీనర్లు ఉపాధి లేక ఆకలి దప్పులతో కష్టాలు పడుతున్నారు. జిల్లాలో లారీ కార్మికులు 28 వేల మంది ఉన్నారు. ఇసుక అన్లోడ్ చేసే కార్మికులు 26వేలు ఉన్నారు. వీరందరికీ ఉపాధి లేకుండా పోయింది. అదేవిధంగా లారీ యజమానులు వందల సంఖ్యలో ఉన్నారు. ఇసుక అందుబాటులో లేక పోవడంతో లారీలన్నీ ఖాళీగా పెట్టాల్సి వచ్చింది. ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి ఎదురయ్యింది.అదే ఇసుకను బుక్ చేసిన వారికి 24 గంటల్లో ఇసుక సరఫరా చేస్తే ఇంత ఇబ్బంది ఉండదు. ఈ అంశాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచించాలి.

ఇసుక అందుబాటులోకి తేవాలి..
ఎస్. కిషోర్ , లారీ యజమాని, కేసరపల్లి,

ఇసుక అందుబాటులో లేకపోవడంతో కిరాయిలు లేక లారీలు ఖాళీగా పెట్టాము. వాటి మెయింటినెన్స్, కిస్తీలు కట్టేందుకు చేతిలో డబ్బులు లేవు. లారీ కార్మికులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. ఇంత దుర్భరమైన పరిస్థితి ఎప్పుడూ లేదు. వేలాది రూపాయల అప్పులు చేశాం. వాటిని తీర్చే మార్గం లేదు. లారీ కదిలితేనే అప్పులు తీరతాయి.

సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలి..
శ్రీనివాసరెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు,గన్నవరం,

రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుని పునరుద్ధరించాలి. పెండింగ్లో ఉన్న 42 వేల క్లైమ్లను వెంటనే పరిష్కరించాలి. సంక్షేమ బోర్డును తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు నారా లోకేశ్ చెప్పారు. పవన్ కళ్యాణ్ కూడా సంక్షేమ బోర్డుకు కోటి రూపాయలు విరాళం ఇస్తానని ప్రకటించారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత సంక్షేమ బోర్డు ఊసే ఎత్తడం లేదు. ఇప్పటికైనా పాలకులు స్పందించాలి.

మా బతుకులు మారేదెప్పుడు..బోస్, కార్మికుడు

కార్మికుల బతుకులు మారేది ఎప్పుడు. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ వారి విధానాలు మారడం లేదు. ఫలితంగా భవన నిర్మాణ కార్మికుల బతుకులు చితికి పోతున్నాయి. రెక్కాడితే గాని డొక్కాడని కార్మికుల బతుకులు వెలుగులు రావడం లేదు. అప్పులు చేసి ఎంతకాలం బతకాలి. నిజం చెప్పాలంటే బయట కొట్లో కూడా అప్పు కొట్టడం లేదు. పాలకులు గొప్ప మాటలు చెబుతున్నారే కానీ చేతల్లో చూపడం లేదు. ఇసుకను ఫ్రీ చేయడంతో పాటు ధర అందుబాటులోకి తెస్తే భవన నిర్మాణాలు వేగవంతం అవుతాయి.

గ్రామోత్సవంలో పాల్గొన్న ఎంఎల్ఏ వెనిగండ్ల రాము తదితరులు

వైభవంగా కొండలమ్మ గ్రామోత్సవం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రుల గ్రామోత్సవ ఊరేగింపు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి శాస్త్రోక్త పూజలతో గ్రామోత్సవ ఊరేగింపును ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించారు. శక్తి వేషాలు, కేరళ నత్యం, బ్యాండ్ మేళం, తీన్మార్, గరగర నృత్యాలు, మహిళలకు కోలాట నత్యాలతో అమ్మవారు వేమవరం, వేమవరం పాలెం, వడ్లమన్నాడు, కవుతరం గ్రామాల్లో ప్రత్యేక వాహనంలో ఊరేగింపుగా యాత్రికులకు దర్శనమిచ్చారు. కన్నుల పండుగగా జరుగుతున్న అమ్మవారి గ్రామోత్సవ ఊరేగింపులో పాల్గొనడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు. 30వేల మందికి పెద్ద ఎత్తున అన్న సమారాధన ఏర్పాట్లు చేసిన దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావును ఉత్సవ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే రాము అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర్రావు, మాజీ మేనేజర్ చెక్క ధర్మారాయుడు, దేవస్థాన కార్య నిర్వహణ అధికారి ఆకుల కొండలరావు, టిడిపి నాయకులు కొడాలి రామరాజు, వల్లభనేని వెంకట్రావు, వెనిగండ్ల రామకృష్ణ (నాని), చేకూరు జగన్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-కంకిపాడు : ఇటీవల వరదలకు సర్వసం కోల్పోయిన వరద బాధితులకు నెస్లే ఇండియా, జెసిఐ ఇండియా వారి ఆధ్వర్యంలో నిత్యావసరాల కిట్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి గోపాలకష్ణ, పెనమలూరు మండల తహశీల్దారు గోపాలకష్ణ , నెస్లే ఇండియా కార్పొరేట్ వ్యవహారముల అధికారి వశీం అహ్మద్, పెనమలూరు గ్రామ టిడిపి నాయకులుమారుపూడి ధనకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు, దోమతెరలు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండలంలోని పలు ప్రాంతాలలో నివాసం ఉంటున్న ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన 84 కుటుంబాల వారికి తిరువూరుకు చెందిన ఐసీఈఏ సంస్థ ద్వారా దుప్పట్లు దోమతెరలు పంపిణీ చేశారు. ఇటీవల కష్ణా నదికి వచ్చిన వరదల వల్ల వర్షాల కారణంగా వారు ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తించి తమ వంతు సహాయంగా ఐసిఈఏ ప్రతినిధి తమ్మిలి తారక రామారావు ఆధ్వర్యంలో అవనిగడ్డ కరకట్ట వద్ద లంకమ్మ మాన్యం వద్ద కాలువ గట్టుమీద ఉన్న వారికి, అవనిగడ్డలోని ఒకటో వార్డులోని వైశ్య కాలనీలో ఉన్న కుటుంబాల వారికి అశ్వరావు పాలెం అవనిగడ్డ కాల్వ గట్ల పక్కన ఉన్న ప్రతి ఒక్కరిని గుర్తించి దుప్పట్లు దోమతెరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వి నరసింహారావు, ఏ తారక మస్తాన్, డి ముని చంద్ తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు, దోమతెరలు అందిస్తున్న దృశ్యం

యోగా చాంపియన్షిప్ పోటీల్లో పాల్గొన్న వారిని సత్కరిస్తున్న కుటుంబరాజు

యోగాసన విజేతలకు సత్కారం

ప్రజాశక్తి-ఉయ్యూరు : రాష్ట్ర స్థాయి యోగాసన పోటీల్లో పాల్గొన్న సాత్విక్ యోగా సంస్థ సభ్యులకు శివాలయం మాజీ చైర్మన్ చిందా వీరవెంకట కుటుంబరాజు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సత్కరించారు. యోగాసన భారత్ ఆధ్వర్యంలో ఇటీవల కర్నూలులో నిర్వహించిన 5వ రాష్ట్రస్థాయి యోగాసన పోటీలకు సాత్విక్ యోగ కు చెందిన కె.రమేశ్, పి.శివ, కాళిదాస్ , జె.సుస్మిత, జి. నళిని హాజరు కాగా వీరిని కుటుంబరాజు ఉచిత రీతిన సత్కరించి భ విష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని పేరు గడించాలని ఆకాంక్షించారు.

సబ్సిడీపై టమోటా, ఆయిల్ విక్రయాలు ప్రారంభం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రైతు బజార్లలో తక్కువ ధరకు అందిస్తున్న టమాటాలు, వంట నూనెలకు వినియోగదారుల నుండి స్పందన బాగుందని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వి. పార్వతి అన్నారు. డీఎస్ఓ గురువారం స్థానిక రైతు బజార్ సందర్శించి టమోటా, ఆయిల్ విక్రయాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెరుగుతున్న ధరల నియంత్రణలో భాగంగా పౌర సరఫరాల శాఖ నేటి నుండి రైతు బజార్లలో కిలో టమాట 50 రూపాయలు, లీటర్ పామాయిల్ 114 రూపాయలు, లీటరు సన్ఫ్లవర్ ఆయిల్ 124 రూపాయలకే ప్రత్యేక కౌంటర్ల ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. వినియోగదారుల నుండి స్పందన బాగుందన్నారు. ఈ సౌకర్యం వినియోగించుకోవాలని వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డిటీ కె.శ్రీనివాసరావు, రైతు బజార్ ఎస్టేట్ అధికారి,ఎస్ కె,అమీర్ బాబు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ తరఫున బందావనపుర హెూల్సేల్ మర్చంట్స్ అసోసియేషన్ సెక్రటరీ జల్లూరి గోపి, పౌరసరఫరాల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఆయిల్, టమోటా విక్రయాలు ప్రారంభిస్తున్న దృశ్యం

సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించుకున్న ప్రముఖులు

జెడి చక్రవర్తికి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్‌కు చిత్రపటం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని సినీ హీరో జెడి చక్రవర్తి గురువారం దర్శించుకున్నారు. ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ స్వామి వారి గర్భాలయం లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సినీనటుడు జెడి చక్రవర్తిని చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల డిప్యూటీ కమిషనర్ కార్య నిర్వహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాద రావు ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రసాదాలను అందించారు. అలాగే సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ఏలూరు రేంజ్ ఐజి జి.వి.జి అశోక్ కుమార్ గురువారం దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఐ.జి అశోక్ కుమార్ కు ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో వేదమంత్రాల నడుమ ఘన స్వాగతం పలికారు. జిల్లా ఎస్పీ గంగాధరరావుతో కలిసి ఐ.జి అశోక్ కుమార్ ఆలయ ఆవరణలో గల నాగ పుట్టలో పాలు పోసి, మొక్కులు చెల్లించుకున్నారు. మోపిదేవి ఎస్ఐ వీర వెంకట సత్యనారాయణ ఏర్పాట్లను పర్యవేక్షించగా, అవనిగడ్డ డి.ఎస్.పి మురళీధర్, చల్లపల్లి సిఐ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఇసుక వాగ్దానాన్ని అమలు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-వీరులపాడు: ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఉచిత ఇసుక వాగ్దానాన్ని అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పివి ఆంజనేయులు డిమాండ్ చేశారు. వీరులపాడు గ్రామంలో సిపిఎం మండల కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తయినప్పటికీ ప్రభుత్వం హామీల అమలుపై దృష్టి సారిండచంలేదన్నారు. ఇప్పటికీ ప్రజలకు ఇసుక దొరకని పరిస్థితి ఉందని, దీని వల్ల భవన యజమానులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇసుకను ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట కళ్యాణ్, మండల కార్యదర్శి చాట్ల రవి, మండల కమిటీ సభ్యులు కోడూరు పిచ్చేశ్వరావు, పల్లెకంటి బాబు, షేక్ లాల్ అహ్మద్, గడ్డం ప్రభాకర్, మారపాక శీనుబాబు, గుంజి వీరయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆంజనేయులు

దుర్గమ్మను దర్శించుకున్న వాసు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి మెయిన్ బజార్ బొడ్డు రాయి సెంటర్‌లో దసరా నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ అమ్మవారిని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అమ్మిశెట్టి వాసు గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను సాదరంగా ఆహ్వానించారు. అమ్మవారి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఫణివంశీ, రమేష్, నరేష్, దనేకుల శివాజీ, కంటి సీతారామయ్య, మురళీ పాల్గొన్నారు.

ప్రమాదంలో కార్మికుడు మృతి

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల మండలం పరిటాల పరిధిలో గల దొనబండ సెర్వాణి ఇండస్ట్రీ క్వారీలో బుల్‌డోజర్ ఢీకొని కార్మికుడు మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం బుధవారం రాత్రి రాజశేఖర్ బుల్‌డోజర్‌తో పని చేస్తున్నాడు. అతని అసిస్టెంట్ ఒరిస్సాకు చెందిన దీపక్ దౌరీ (20) బుల్‌డోజర్ వెనుక భాగంలో పని చేస్తుండగా అతనని గమనించకపోవడంతో బలంగా గుద్దగా బలమైన గాయాలై మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

కొండపల్లిలో గొలుసు దొంగ హల్‌చల్

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి పట్టణంలో గురువారం చైన్‌స్నాచర్ హల్‌చల్ చేశాడు. కుమ్మరి బజార్‌లో నడుచుకుంటూ వెళుతున్న అన్నపూర్ణ అనే మహిళ మెడలో నుండి చైన్‌ను లాక్కొని పరారయ్యాడు. వెంటనే స్పందించిన స్థానికులు మెయిన్ బజార్ ఆరు పంపుల సెంటర్ వద్ద పట్టుకున్నారు. దొంగకు దేహశుద్ధి చేసి చైన్‌ను స్వాధీన పరుచుకొని మహిళలకు అందజేశారు. ఇబ్రహీంపట్నం పోలీసులకు సమాచారం అందజేయగా స్టేషన్‌లో ఎవరు అందుబాటులో లేకపోవడంతో స్థానికులే పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి దొంగను అప్పజెప్పారు.

పంట నమోదు తప్పనిసరి : ఆర్‌డిఓ

ప్రజాశక్తి-తిరువూరు: ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన పంటలను ఈ- పంట నమోదు తప్పనిసరిగా చేయాలని తిరువూరు ఆర్డీవో కె.మాధురి అన్నారు. గురువారం తిరువూరు మండలంలోని చింతలపాడు, గానుగపాడు గ్రామాల్లో ఈ- పంట నమోదు ప్రక్రియను చెక్ చేశారు. పలువురు రైతులకు చెందిన వ్యవసాయ భూముల్లో సాగుచేసిన పంటలను తనిఖీ చేశారు. ఈ క్రాప్ బుకింగ్ లో వ్యవ సాయ అధికారులు నమోదు చేసిన పంటల వివరాలు, క్షేత్రస్థాయిలో కనిపించిన పంట, విస్తీర్ణం సరిగా ఉందా లేదా అని ఆమె పరిశీలించారు. ఈ- పంట నమోదు వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలని సూచించారు. రెవెన్యూ వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో తగు సలహాలు సూచనలు రైతులకు అందించాలని మాధురి ఆదేశించారు.

ఎస్‌బిఐజి హెల్త్ సూపర్ టాప్-అప్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

ప్రముఖ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకటైన ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్ తమ నూతన 'ఎస్బీఐజీ హెల్త్ సూపర్ టాప్-అప్'ను ప్రారంభించినట్లు సంస్థ మార్కెటింగ్ ఆఫీసర్ సుబ్రమణ్యం తెలిపారు. నగరంలోని బ్యాంక్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్లాన్‌ను తమ ప్రాథమిక ఆరోగ్య బీమా పాలసీతో పాటుగా దీనిని పాలసీదారులు ఎంచుకోవచ్చున్నారు. తమ ప్రస్తుత పాలసీని మెరుగుపరుచుకోవాలని కోరుకునే వ్యక్తులకు, వారి నిర్దిష్ట అవసరాలకు అనుగుణంగా వారి కవరేజీని పొందేందుకు ఇది అనుమతిస్తుందని తెలిపారు. ఈ ప్లాన్ 5 లక్షల నుండి 4 కోట్ల వరకు బీమా మొత్తంతో రెండు ప్లాన్‌లను అందిస్తోందన్నారు.

గైర్హాజరైన అధికారులపై చర్యలకు తీర్మానం

ప్రజాశక్తి-కంచికచర్ల: ప్రతి మూడు నెలలకొకసారి జరిగే కీలకమైన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన తహసిల్దారు, ఆర్‌అండ్‌బి అధికారులపై జిల్లా కలెక్టర్ తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతూ కంచికచర్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. కంచికచర్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ ఉపాధ్యక్షులు బండి మల్లికార్జునరావు అధ్యక్షతన గురువారం జరిగింది. ఇటీవల సంభవించిన భారీ వర్షాలు, వరదల కారణంగా కృష్ణానది పరివాహక ప్రాంతంలోని పలు గ్రామాల్లోని బాధితులకు ప్రభుత్వ సహాయం అందలేదు. రోడ్లు దెబ్బతిన్నాయి. దీనిపై తహశీల్దారు, ఆర్‌అండ్‌బి అధికారుల్ని ప్రశ్నించాలని ప్రజాప్రజానిధులు అనుకోగా వారు సమావేశానికి రాకపోవడంతో సంబంధిత అధికారులపై చర్యలు కోరుతూ సమావేశంలో తీర్మానించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన బండి మల్లికార్జునరావు మాట్లాడుతూ అక్రమంగా తొలగించిన వెలుగు వివోలను కోర్టు ఆదేశాల మేరకు తక్షణం విధుల్లోకి తీసుకోవాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిటిసిలు

మండలంలో గ్రంథాలయ సబ్ సెంటర్లు సక్రమంగా పనిచేయడం లేదని ఆర్టీసీ బస్టాండ్ దుస్థితిపై అధికారులు దృష్టి సారించాలని కోరారు. ఎటువంటి ప్రాధాన్యత లేకుండా అవినీతిపరులు, కాంట్రాక్టర్లు పెట్టిన సిమెంట్ రోడ్లకు నిధులు మంజూరు చేయటంపై ఎంపీటీసీ బర్రె ఉదయ్ కిరణ్ సమావేశంలో మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి, వైస్ ఎంపీపీ వెలగలేటి మాధవి, సర్పంచి వేల్పులు సునీత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బూస్టర్ హౌస్ నిర్మాణం నిలిపివేత

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక 48వ డివిజన్ విశ్వబ్రాహ్మణ కళ్యాణమండపం వద్ద సొరంగం మెయిన్ రోడ్‌లో నిర్మిస్తున్న బూస్టర్ నిర్మాణాన్ని నిలిపి వేసేందుకు నగరపాలక సంస్థ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఇక్కడ బూస్టర్ హౌస్ నిర్మాణంపై గురువారం ఉదయం అఖిలపక్ష నేతలు ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో అదేరోజు సాయంత్రం కూటమి నాయకులు ఎం.ఎస్.బేగ్, అడ్డూరి శ్రీరామ్, ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయం ఇన్చార్జి పి. శ్రీధర్, కార్పొరేషన్ వాటర్ సెక్షన్ డి.ఈ. నారాయణమూర్తి, ఏఈ రాజేష్ ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం రద్దీగా ఉండే ఈ రోడ్డుపై అడ్డంగా బూస్టర్ హౌస్ నిర్మాణం ప్రజలకు ఇబ్బందిగా ఉంటుందన్న అభిప్రాయంతో నిర్మాణాన్ని నిలిపివేయాలని నిర్ణయించారు. దీనికి ప్రత్యామ్నాయంగా వాటర్ మెయిన్ లైన్ మీద అండర్ గ్రౌండ్ ఆన్లైన్ బూస్టర్‌ను ఏర్పాటు చేస్తామని డీఈ నారాయణమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సారిపల్లి రాధాకష్ణ, మైలవరపు వీరబాబు, దాడి అప్పారావు, వేవిన నాగరాజు, దేవిన హరిప్రసాద్, వేంపల్లి గౌరీ శంకర్, వైసీపీ నాయకులు అత్తలూరి పెద్దబాబు, పిళ్లా సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

అమ్రితసాయిలో దసరా సంబరాలు

ప్రజాశక్తి-కంచికచర్ల: పరిటాల పరిధిలోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కలాశాలలో దసరా సంబరాలు ఘనంగా నిర్వహించారు. గురువారం కార్యక్రమాన్ని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కె.రామమోహనరావు, ప్రిన్సిపల్ ఎం.శశిధర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం బతుకమ్మను ఏర్పాటు చేసి విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు ఆటలలో పాల్గొన్నారు.

రద్దీ ప్రదేశాల్లో ఆహారం, నీటి నమూనాల పరీక్షలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: దసరా ఉత్సవాల సందర్భంగా అమ్మవారి ఆలయ పరిసర ప్రాంతాల్లో ఆహార, నీటి నమూనా పరీక్షలు చేపట్టే నిమిత్తం ప్రత్యేక వాహనాల ద్వారా ఏర్పాట్లు చేసినట్లు జాయింట్ ఫుడ్ కంట్రోలర్ నూతలపాటి పూర్ణ చంద్రరావు పేర్కొన్నారు. ప్రజలకు సత్వరం ఆహార నమూనాలు నీటి నమూనాలను ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ వాహనంలో ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం విజయవాడలో అన్ని రద్దీ ప్రదేశాలలో ఫుడ్ సేఫ్టీ వెహికల్ అనేక నీటి నమూనాలను ఆహార పదార్థాలను వెంటనే పరీక్షించి ఫలితాలు తెలియజేయడం జరిగింది. ఈ అవకాశాన్ని ప్రజలందరూ విరివిగా ఉపయోగించుకోవాలని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను అనుగుణంగా విధి విధానాలు రూపొందించడం జరిగిందని జాయింట్ ఫుడ్ కమిషనర్ నూతలపాటి పూర్ణచంద్రరావు తెలిపారు. విజయవాడ పట్టణంలో అమలు జరుగుతున్న ఈ పరీక్షలను మరింతగా ప్రజలు ఈ యొక్క సర్వీస్‌లను ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఆహార భద్రత విషయంలో రాజీ లేకుండా విధులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ ఫుడ్ కంట్రోలర్ నూతలపాటి పూర్ణచంద్రరావు, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ యం. శ్రీనివాసరావు, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు శ్రీకాంత్, గోపాలకష్ణ, సీనియర్ వాటర్ ఎనలిస్ట్ వినుకొండ రాజారావు, జూనియర్ ఎనలిస్ట్ జయప్రకాష్ , ల్యాబ్ టెక్నీషియన్ నాగేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తమ్మిన పోతరాజు జయంతి

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ నగర ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించిన తమ్మిన పోతరాజు కృషి మరువలేనిదని సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు కొనియాడారు. తమ్మిన పోతరాజు 112వ జయంతి కార్యక్రమం సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో కొత్తపేట లెనిన్ భవన్‌లో గురువారం జరిగింది. ఈ సందర్భంగా పోతరాజు చిత్రపటానికి సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడియ్య, మూలి సాంబ శివ రావు, పంచదార్ల దుర్గాంబ, కొట్టు రమణారావు, కార్యవర్గ సభ్యులు డి.వి. రమణబాబు, ఓర్సు భారతి, ముఠా కార్మిక సంఘం కార్యదర్శి వియ్యపు నాగేశ్వరరావు, ఎఐవైఎఫ్ నగర నాయకులు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గా కోఆపరేటివ్ బ్యాంకు మెచ్యురిటీ సొమ్ము చెల్లించాలి

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గా కో-ఆపరేటివ్ బ్యాంక్ డిపాజిట్ దారులకు మెచ్యూరిటీ పూర్తయిన డిపాజిట్‌దారులకు వెంటనే చెల్లించాలి, రాష్ట్ర ప్రభుత్వం ఆర్.బి.ఐ వెంటనే జోక్యం చేసుకొని డిపాజిట్ దారులకు న్యాయం చేయాలని సిపిఎం ఫ్లోర్ లీడర్, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. డివిజన్ పర్యటనలో భాగంగా గురువారం గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతంలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా నీలం పరాలమ్మ వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కష్టపడి రూపాయి రూపాయి కూడా పెట్టి పిల్లలు యొక్క ఆరోగ్య సమస్యల కోసం దుర్గా కోపరేటివ్ బ్యాంక్‌లో డిపాజిట్ చేయగా సుమారు మూడు లక్షల రూపాయలు మెచ్యూరిటీ తీరిపోయి సంవత్సర అవుతున్నా మా డిపాజిట్లు మాకు వెనక్కి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని సత్యబాబు వద్ద ఆమె వాపోయింది.. మా కుటుంబాల్లో కూతురు అల్లుళ్ల మధ్య సమస్యలు మాకు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. వెంటనే మా డిపాజిట్లు మాకు ఇప్పించాలని కోరారు. దీనిపై స్పందిస్తూ కార్పొరేటర్ బోయి సత్యబాబు మాట్లాడుతూ వందలాది మంది డిపాజిట్ దారులకు మెచ్యూరిటీ పూర్తయినా డిపాజిట్లు కూడా చెల్లించకుండా గత రెండు సంవత్సరాలుగా కో-ఆపరేటివ్ బ్యాంకు ఖాతాదారులను ఇబ్బందులు పాలు చేయడం తగదని, ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం ఆర్బిఐ వెంటనే జోక్యం చేసుకుని ఖాదారులకు డిపాజిట్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో సిపిఎం నగర కమిటీ సభ్యులు పి. రాజు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

బాండ్లను సత్యబాబుకు చూపుతున్న బాధితురాలు

నకిలీ వరి విత్తనాలతో రైతులు గగ్గోలు

- 40 శాతం మాత్రమే కోతకు రావడంతో ఆవేదన
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ

ప్రజాశక్తి- పెడన : ఆరుగాలం పంట పండించే రైతన్నలకు నకిలీ ఎరువులు, పురుగుమందులు, విత్తనాల రూపంలో దోపిడీకి గురవుతున్నారు అధికారుల పర్యవేక్షణ కొరవవడం ఈ దుస్థితి దాపురించిందని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. వారం రోజుల క్రితం పురుగుమందుల రూపంలో నేడు విత్తనాల రూపంలో మోసపోయమంటూ బోరుని వివరిస్తున్నారు. అసలే అప్పుల ఊబిలో కూరుకుపోతూ అంతంతమాత్రంగానే నెట్టుకొస్తున్న వ్యవసాయాన్ని రంగానికి తూట్లు పొడుస్తున్నారు. వివరాల్లోకెళితే పట్టణ పరిధిలోని గుడివాడ రోడ్ లో ఉన్న ఒక విత్తనాల కొనుగోలు కేంద్రం వద్ద 12 24 రకం విత్తనాలను పట్టణ, రూరల్ ప్రాంతాల్లోని రైతులు జూన్ నెలలో కొనుగోలు చేశారు. అయితే అప్పుడు చల్లిన విత్తనాలు మరో పక్షం రోజుల్లో 40 శాతం మాత్రమే కోతకు రావడంతో మోసపోయామని చెబుతున్నారు. వీటివలన ఇప్పటికే 170 నుంచి 190 ఎకరాల వరకు తేలినట్లు రైతులు వాపోతున్నారు. రోజురోజుకి ఈ నకిలీ విత్తనాల చలిని రైతుల ఎకరాలు ఎక్కువ అవడంతో తాము మోసపోయమంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రకం ఈత దశ అయిన వెంటనే ఒక్క ఎకరానికి 40 శాతం లో మాత్రమే పాలు పోసుకుని తయారవుతున్నాయి. మిగిలిన 60 శాతం చిరుపోట్ట దశలో ఉండటంతో అవి కోత కోయడానికి 40 రోజుల పైగా సమయం పడుతుందని రైతులు చెబుతున్నారు. దీంతో తాము మోసపోయామని పట్టణ, పరిసర ప్రాంతాల్లోని రైతులు కొనుగోలు చేసిన ఏజెన్సీ షాప్ కు వెళ్లి రసీదులు చూపించి ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఈ విషయాన్ని షాపు యజమాని బయటకు పొక్కని యకుండా కేవలం తాను ఏజెన్సీనేనని వీటిని సరఫరా చేసిన కంపెనీ ప్రతినిధులకు సమాచారం ఇచ్చారు. దీంతో గురువారం కంపెనీ యాజమాన్యం ఆయా గ్రామాల్లో తిరిగి మోసపోయిన రైతులతో పాటు పంట పొలాలను పరిశీలించింది. వాస్తవమని తేలడంతో ఒక్కో ఎకరానికి కేవలం 5000 మాత్రమే సహాయం అందిస్తామని కంపెనీ యాజమాన్యం రైతులతో చర్చలు జరిపిందని రైతులు పేర్కొన్నారు. అయితే దీనిపై ఆగ్రహించిన రైతన్నలు ఇప్పటికే ఒక్కో ఎకరానికి 40 వేలు పైగా పెట్టుబడులు పెట్టమని తాను ఇచ్చే నష్టపరిహారం కనీసం కూలీలు కూడా రాదని చెప్పారని వాపోయారు. దీనిపై స్పందించి యాజమాన్యం మీకు చేతనైంది చేసుకోమంటూ ఏజెన్సీ ద్వారా సమాచారాన్ని అందించారన్నారు. విషయం తెలుసుకున్న రైతులు శుక్రవారం మరి కొంతమంది తో కలిసి దీనిపై వ్యవసాయ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు. నకిలీ విత్తనాల అమ్మకాలపై ఇన్చార్జ్ అగ్రికల్చర్ ఏవో నూరిన్నిసాను వివరణ కోరగా వారం రోజుల క్రితం పొలం పిలుస్తుంది కార్యక్రమానికి వెళ్ళినప్పుడు చేవెంద్ర, కమలాపురం రైతులు 5204 రకం విత్తనాలు నకిలీ వని తమ దష్టికి తీసుకు వచ్చారని అయితే లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయమంటే చేయలేదన్నారు. 1224 రకం గురించి తమకు రైతులు సమాచారం ఇవ్వలేదని వివరణ ఇచ్చారు.

40 శాతం తయారయిన వరి పంట

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: రెడ్డిగూడెం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు గురువారం 1994-95 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం గురువారం నాడు ఆహ్లాదక రమైన వాతావరణంలో ఉల్లాసంగా జరిగింది, ఈ సందర్భంగ పూర్వ విద్యార్థులు కలుసుకొని తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు, తమకు చదువు చెప్పిన టీచర్ ను సన్మానించారు. తాము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి రాయటానికి పరీక్షా కేంద్రాన్ని అప్పటి ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి విద్యాశాఖ ఉన్నత అధికారులచే పరీక్షా కేంద్రాన్ని మంజూరు చేయించుకొని మొట్టమొదటిగా పదవ తరగతి పరీక్షలు రెడ్డిగూడెం హైస్కూల్లో రాశామని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులందరూ పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.

పంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కంకిపాడు : ప్రజల అవసరాలకు అనుగుణంగా విజిబుల్ ఎసెట్స్ క్రియేట్ చేసే విధంగా పనులు చేపట్టాలని, ఈ విషయంలో అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డి కె బాలాజీ పంచాయతీరాజ్ అధికారులు, సిబ్బందికి సూచించారు. జిల్లాలోని ఎంపీడీవోలు, ఈవో పీఆర్డీలు, పిఆర్ఏఈ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, డ్వామా ఏపీడిలు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు గురువారం కంకిపాడులో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలో విజిబుల్ ఎసెట్స్ అంశంపై ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఈ వర్క్ షాప్ లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామపంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా కృషి చేయాలన్నారు. గ్రామపంచాయతీ అభివద్ధి ప్రణాళికలలో గుర్తించిన పనులను ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా చేపట్టాలన్నారు. గ్రామ పంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేయాలని, నూరు శాతం పన్ను వసూళ్లు జరగాలని అన్నారు. ఈనెల 14 నుండి 20 వ తేదీ వరకు నిర్వహించి పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాలు విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో డిపిఓ జే అరుణ, జడ్పిసిఈఓ కే కన్నమ నాయుడు, జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనందకుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

ప్రజాశక్తి- ఉయ్యూరు : ఉయ్యూరు, పరిసర గ్రామాల్లో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం దుర్గాదేవిగా అమ్మవారిని అలంకరించారు, బస్ స్టాండ్ సెంటర్ సమీపాన ఇన్నర్వోలీ క్లబ్ కార్యాలయ ఆవరణలో దుర్గాదేవి అలంకారంలో ఉన్న అమ్మవారకి క్లబ్ అధ్యక్షురాలు నర్రా సుధారాణి ఇతర సభ్యులు పూజలు చేశారు. జగదాంబ సమేత సో మేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరించి పూజలు చేశారు. ఆలయ అధికారి వీడీడీ ప్రసాద్, ఆలయకమిటీ సభ్యులు కుటుంబరావు, ఎం. జ్యోతి, అనిత తది తరులు భక్తులకు సేవలందించారు.

అలరించిన చిన్నారుల నత్య ప్రదర్శన

శ్రీజగదాంబసమేత సోమేశ్వరస్వామి ఆలయ ంలో జరుగుతున్న దేవిశరన్నవరాత్రులు పురస్కరించుకుని ఆర్ జె అండ్ గాయత్రి డ్యాన్స్ అకాడమి చిన్నారుల నత్య ప్రదర్శన అందరిని అలరించింది. మహిషాసుర మర్దని నత్య రూపకంతో పాటు ఇతర సాంస్క తిక కార్యక్రమాలు చిన్నా పెద్ద తేడాలేకుండా అందరిని ఆకట్టుకున్నాయి. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నేరెళ్ల తేజ, నూకల సాంబశివరావు, జోన్ చైర్పర్సన్ ఇస్మాయిల్, దినవహి ప్రసాద్ సర్టిఫికెట్లు అం దచేశారు. **ప్రజాశక్తి-గుడివాడ :** స్దానిక శ్రీభీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఘనంగా నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రి మహొత్సవాల్లో గురువారం అమ్మవారు శ్రీ కనకదుర్గ దేవి అలంకారంలో, శ్రీవేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో శ్రీరాజ్యలక్ష్మీ దేవి అలంకారంలో, శ్రీవెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో శ్రీసౌభాగ్య లక్ష్మీదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఆలయకార్య నిర్వహణాధికారి కె.వి గోపాలరావు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. స్దానిక పిన్నమనేని నగర్ నక్కల కాల్వ గట్టుపై వేంచేసి ఉన్న శ్రీ నాగ దుర్గ దేవి అమ్మవారు శ్రీ కనకదుర్గ దేవిగా, చిన్న ఎరుకపాడు శ్రీఅష్టలక్ష్మీ దేవాలయంలో అమ్మవారు శ్రీకనకదుర్గ దేవి అలంకారంలో, శ్రీకన్యకా పరమేశ్వరీ దేవస్థానంలో అమ్మవారు శ్రీదుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

మండలి వెంకట్రాం ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని మోదుమూడి గ్రామంలో వేంచేసియున్న కనకదుర్గ నాగేంద్ర స్వామి దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి వేడుకలు నిర్వహిస్తున్నారు. గురువారం ఆలయ ఆవరణలో పూజలు అందుకుంటున్న భవాని అమ్మవారి ఉత్సవ మూర్తిని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తనయుడు, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీగా అన్న సమారాధన నిర్వహించారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** దేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కూనపరెడ్డి విరబాబు, ప్రతి సుందరయ్య, ప్రత్తి వంశి పాల్గొన్నారు..

ఉయ్యూరులో చిన్నారుల నృత్యప్రదర్శన

అవనిగడ్డలో పూజలు నిర్వహిస్తున్న మండలి వెంకట్రాం

బంటుమిల్లిలో పూజల్లో పాల్గొన్న ఎంఎల్ఎ కాగిత కృష్ణప్రసాద్

రతన్ టాటా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చలసాని ఆంజనేయులు

రతన్ టాటాకు నివాళి

ప్రజాశక్తి-వన్టౌన్: ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా ఆకస్మిక మృతి బాధాకరమని కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. గురువారం కష్ణా మిల్క్ యూనియన్ ఫ్యాక్టరీ ఆవరణలో కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వరబాబు, సమితి అధికారులు రతన్ టాటా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ విలువలు, మానవత్వంతో కూడిన వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన మహా దార్శనికుడని, దేశాభివృద్ధి, ప్రజా శ్రేయస్సు, ఉద్యోగుల సంక్షేమమే పరమావధిగా తన జీవితాంతం కృషి చేసిన మహోన్నత వ్యక్తి రతన్ టాటా అని కొనియాడారు. **జగ్గయ్యపేట:** పట్టణంలోని శాసనసభ్యులు తాతయ్య నివాసంలో ఏర్పాటుచేసిన రతన్ టాటా చిత్రపటానికి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పూలమాల వేసి నివాళులర్పించారు. చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఎఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ కార్యాలయంలో రతన్ టాటా చిత్రపటానికి టాటా ఫైనాన్షియల్ సర్వీసెస్ అసోసియేట్ పెంటి శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు. జగ్గయ్యపేట బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ టి కిరణ్, బిజినెస్ అసోసియేట్ శ్రీనివాస్, మోర్ కిరణ్కుమార్, సుకన్య, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఆధ్వర్యంలో రతన్ టాటా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. **పెనుగంచిప్రోలు:** పెనుగంచిప్రోలులో రతన్ టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్బాబు, మహమ్మద్ అజాద్, నల్లపనేని కొండ, పెనుగొండ గోపాలరావు, కంభం చిరంజీవి, గోపి తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మకు రూ.64.71 లక్షల ఆదాయం

ప్రజాశక్తి-వన్టౌన్: శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా ఉత్సవాల సందర్భంగా ఎనిమిదో రోజు గురువారం దర్శనం టిక్కెట్లు, ప్రసాదాల అమ్మకం, కుంకుమ పూజలకు సంబంధించి గురువారం సాయంత్రం ఐదు గంటల వరకూ దేవాలయానికి మొత్తం రూ.64,70,960 ఆదాయం లభించింది. రూ.500 టిక్కెట్లు 4183కు రూ.20,91,500, రూ.300 టిక్కెట్లు 1773కు రూ. 5,31,900, రూ. 100 టిక్కెట్లు 3310కు రూ.3.31 లక్షలు, లడ్డూ ప్రసాదం ఒకటి రూ.15 చొప్పున 31128 లడ్డూలకు రూ.4,66,920, ఆరు లడ్డూల ప్రసాదం ప్యాక్ రూ.100 చొప్పున 1,55,628 లడ్డూలకు రూ.25,93,800, పరోక్ష ప్రత్యేక కుంకుమార్చనకు రూ.3 వేలు చొప్పున 17 టిక్కెట్లకు రూ.51 వేలు, పరోక్ష ప్రత్యేక చండీహోమం రూ. 4000ల చొప్పున 8 టిక్కెట్లకు గానూ రూ.32 వేలు, పరోక్ష ప్రత్యేక శ్రీచక్ర నవార్చన రూ.3 వేలు చొప్పున ఒక టిక్కెట్ రూ.3 వేలు పరోక్ష ప్రత్యేక ఖడ్గమాలార్చన రూ.5,116 చొప్పున ఒక టిక్కెట్కు రూ.5,116, ఫొటోలు, కేలండర్స్కు రూ.3,239, హుండీ, డొనేషన్ల రూపంలో రూ.94,565, కేశఖండన టిక్కెట్ రూ.40 చొప్పున 6673 టిక్కెట్లకు రూ.2,66,920 ఆదాయం సమకూరింది. దీంతో మొత్తం రూ.64,70,960 ఆదాయం సమకూరినట్లు దుర్గగుడి అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

పంచాయతీ పాలనపై శిక్షణ

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు మండల పరిషత్ సమావేశం హాల్లో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు మండల స్థాయి శిక్షణా కార్యక్రమం గురువారం జరిగింది. గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ లకు, వార్డ్ మెంబర్లకు ఎంఓటీ ల ద్వారా గ్రామ పంచాయతీల పాలనా నిర్వహణపై శిక్షణ ఇచ్చా రు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షులు గద్దల భారతి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ విస్తరణ అధికారి జి. వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రికి పోటెత్తిన యాత్రికులు

సాంస్కృతిక శోభ

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఎనిమిదో రోజు అమ్మవారు శ్రీ దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిస్తున్నారు. కనకదుర్గ నగర్‌లోని కళావేదికపై కళాకారులు ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. వెంకటరమణ బందం, శ్రీదేవి భజన సంకీర్తన, సత్యవతి సాహితీ కళారూపం, రవికుమార్ భక్తిరంజిని రవికుమార్ భక్తి రంజని వీక్షికులను మంత్రముగ్ధుల్ని చేశాయి. మనోజ్ఞ, ఉషా మాధవి, శ్రావ్య, అరుణ కళ్యాణి, మహతి, పుణ్య శ్రీ తదితర కళాకారుల నత్య ప్రదర్శనలు అలరించాయి. దుర్గాదేవి అవతారంలో అమ్మవారిని చూసేందుకు విశేషంగా తరలివచ్చిన యాత్రికులు దర్శనం అనంతరం కళా ప్రదర్శనలు తిలకించి మైమరిచిపోయారు.

దుర్గాదేవిగా దర్శనం

ప్రజాశక్తి - వన్‌టౌన్, విజయవాడ, విజయవాడ అర్బన్

ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు యాత్రికులు పోటెత్తుతున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు గురువారం శ్రీ దుర్గాదేవిగా దుర్గమ్మ దర్శనమిచ్చారు. కళాశాలలకు, పాఠశాలలకు దసరా సెలవు దినాలు కావడంతో ఇతర జిల్లాల నుంచి పెద్ద ఎత్తున యాత్రికులు నగరానికి చేరుకున్నారు. వినాయకుని గుడి వద్ద నుండి మూడు క్యూలైన్ల ద్వారా కొండపైకి చేరుకుని శ్రీ దుర్గాదేవి అలంకారంలో దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారిని సుమారు 60 వేల మందికి పైగా దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు అంచనా వేస్తున్నారు. గురువారం రూ.500, రూ.300, రూ.100 టిక్కెట్ల దర్శనాలు యధావిధిగా కొనసాగాయి. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, టిడిపి నాయకులు బుద్ధా వెంకన్న, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ తేజ, ప్రముఖ సినీ నిర్మాత ఎ.ఎం.రత్నం కుటుంబ సభ్యులతో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. దసరా ఉత్సవాల్లో తొమ్మిదో రోజు శ్రీ మహిశాసుర మర్ధనీ దేవిగా దుర్గమ్మ దర్శనమివ్వనున్నారు. దసరా మహోత్సవాల్లో భాగంగా వందలాది మంది మహిళలు సామూహిక కుంకు మార్చనలలో పాల్గొన్నారు. శ్రీ కన్యకా పరమేశ్వరీ విస్సంశెట్టి వెంకటరత్నం హిందూ హైస్కూల్స్ కమిటీ ఆధ్వర్యంలో లోక కల్యాణార్థం నిర్వహిస్తున్న శ్రీ రుద్ర సహిత ద్విశత చండీయాగ మహోత్సవంలో భాగంగా పలు ప్రత్యేక వైధిక కార్యక్రమాలను నిర్వహించారు. కేబీఎన్ కళాశాల ఆవరణలోని దాసాంజనేయస్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.